| | |
|---|---|
| **Publication** | **Sakshi** |
| **Date** | **23.02.2014** |
| **Edition** | **Tamil Nadu** |
| **Page No** | **04** |

# ఏసీసీ సిమెంట్‌కు మదర్ థెరీసా అవార్డు



కొరుక్కుపేట, న్యూస్‌లైన్: లయోలా ఇన్‌స్టిట్యూ ట్ ఆఫ్ బిజినెస్ అడ్మినిస్ట్రేషన్ (లిబా) ప్రవేశపెట్టిన మదర్ థెరీసా అవార్డు ఫర్ కార్పొరేట్ సిటిజన్‌షిప్‌ను ఏసీసీ లిమిటెడ్–మదుక్కారై సిమెంట్ దక్కించుకుంది. ఈ మేరకు శుక్రవారం జరిగిన లిబా సదస్సుకు ముఖ్య అతిథిగా హాజరైన చెన్నై అడయార్ కేన్సర్ ఇన్‌స్టిట్యూట్ చైర్‌పర్సన్, పద్మభూషణ్ డాక్టర్ శాంతా చేతుల మీదుగా ఏసీసీ లిమిటెడ్–మదుక్కారై సిమెం ట్స్ డెప్యూటీ డైరెక్టర్ శ్యామ్ సన్‌దత్, ఆ సంస్థ ప్లాంట్ డైరెక్టర్ రాజీవ్ అందుకున్నారు. ఈ సందర్భంగా లిబా డైరెక్టర్ పీటర్ జేవియర్ ఎస్ జె మాట్లాడుతూ ఏసీసీ సిమెంట్ క్లీన్ అండ్ గ్రీన్ హార్వెట్‌తోను, రీ సైక్లింగ్, సాలిడ్ వేస్ట్ మేనేజ్‌మెంట్‌లు ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటూ పర్యావరణ పరిరక్షణకు పాటుపడుతుందన్నా రు. పర్యావరణాన్ని పరిరక్షించటంలో సమాజానికి చేస్తున్న కృషికి గానూ, తాము ప్రవేశపెట్టిన మదర్ థెరీసా అవార్డు ఫర్ కార్పొరేట్ సిటిజన్‌షిప్‌ను ఏసీసీ లిమిటెడ్–మదుక్కారై డెప్యూటీ డైరెక్టర్ శ్యామ్‌సన్‌దత్‌కు అందించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో భారత ప్రభుత్వ మాజీ చీఫ్ విజిలెన్స్ కమిషనర్ ఎన్.విట్టల్, ఐసీఐసీఐ నాన్ ఎగ్జిక్యూటివ్ చైర్మన్ వాగుల్ పాల్గొన్నారు.